పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు


బతుకమ్మలతో జెంటిల్‌కిడ్స్ పాఠశాల విద్యార్థులు


బాల్కొండలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఆర్మూర్‌టౌన్/ బాల్కొండ/ మోర్తాడ్/ బోధన్ టౌన్/ రెంజల్/ డొంకేశ్వర్/ పెర్కిట్/ కమ్మర్‌పల్లి/ వేల్పూర్/ బోధన్/ నవీపేట్/ రుద్రూర్: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాలల్లో శనివారం విద్యార్థులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని స్మైల్ ద స్కూల్, జెంటిల్‌కిడ్స్ పాఠశాలలో, బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, మోర్తాడ్‌లోని డిగ్రీ కళాశాలతో పాటు పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో, బోధన్ పట్టణంలోని ఇందూర్ మోడల్ హైస్కూల్‌లో, చెక్కి క్యాంప్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, రెంజల్ మండలం దూపల్లి హైస్కూల్‌లో, డొంకేశ్వర్ పీఎంశ్రీ జెడ్పీ పాఠశాల, తొండాకూర్‌లోని ఎస్ఎస్‌వీ పాఠశాలలో, ఆర్మూర్‌తో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని మిసిమి హైస్కూల్‌లో, వేల్పూర్ మండలంలోని పాఠశాలల్లో, బోధన్‌లోని రాకాసీపేట జీహెచ్ఎస్(జేసీ)లో, శక్కర్‌నగర్ ప్రభుత్వ మధుమలాంచ జీహెచ్ఎస్‌లో, సాలూరలోని వాగ్దేవి విద్యానికేతన్‌లో, ఎడపల్లి మండలంలోని జానకంపేట సరస్వతి విద్యానికేతన్‌లో, నవీపేటలోని సాహితీ స్కూల్‌లో, కోటగిరి, రుద్రూర్, పోతంగల్ మండలాల్లో విద్యార్థులు బతుకమ్మ ఆడారు.


ఆర్మూర్‌లోని స్మైల్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు


మోర్తాడ్ డిగ్రీ కళాశాలలో..


సాలూరా: వాగ్దేవి విద్యానికేతన్‌లో..


బోధన్‌లోని ఇందూర్ మోడల్ హైస్కూల్‌లో..


మెండోరా: బుస్సాపూర్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు


రెంజల్: దూపల్లి హైస్కూల్‌లో..


డొంకేశ్వర్: పీఎంశ్రీ జెడ్పీ పాఠశాలలో..


డొంకేశ్వర్: తొండాకూర్‌లోని ఎస్ఎస్‌వీ పాఠశాలలో..


పెర్కిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..


కమ్మర్‌పల్లి: మిసిమి హైస్కూల్‌లో..


వేల్పూర్: పడగల్ ప్రైమరీ స్కూల్‌లో..


సాలూర జెడ్పీహెచ్ఎస్‌లో..


శక్కర్‌నగర్ ప్రభుత్వ మధుమలాంచ జీహెచ్ఎస్‌లో..

క్లుప్తంగా

మత్తు పదార్థాల నిర్మూలనకు పోరాడుదాం



ఆర్మూర్: డ్రగ్స్, గంజాయిలాంటి మత్తు పదార్థాల నిర్మూలనకు పోరాటం చేద్దామని పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు నిఖిల్, పీవోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెమ్మ, జిల్లా కార్యదర్శి రవి పిలుపునిచ్చారు. ఆర్మూర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి వారు శనివారం తరలి వచ్చి కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చెడు వ్యసనాల బారిన పడుతున్నారని ప్రభుత్వం మత్తు పదార్థాలను నియంత్రించాలని కోరారు. నాయకులు సునీత, స్వరూప, నరేశ్, వివేక్, వెంకట్, వినయ్, సాయి, తేజ, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను కళాశాలకు పంపించాలి

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకు పంపించే విధంగా తల్లిదండ్రులు చూడాలని కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రతిరోజు విద్యార్థులకు కళాశాలకు హాజరైతే పాఠాలు అర్థమవుతాయని, మంచి మార్కులతో పాస్ అవుతారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, నరేశ్, సుభాష్, శ్రీనివాస్, గంగాధర్, లక్ష్మణ్, చంద్రమోహన్, రామకృష్ణ, కృష్ణమోహన్, భూదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక


కల్యాణ్

బాల్కొండ: అత్య–పత్య జాతీయ స్థాయి పోటీలకు మెండోరా మండలం పోచంపాడ్‌లోని బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి కల్యాణ్ ఎంపికైనట్లు పీడీ సంజీవ్ శనివారం తెలిపారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో త్వరలో మహారాష్ట్రలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు. విద్యార్థి కల్యాణ్‌ను ప్రిన్సిపాల్ సురేందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు..



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్ జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న వి. సంధ్య అనే విద్యార్థి రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం మధుపాల్ తెలిపారు. నల్గొండలో ఆదివారం నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటుందని వివరించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంధ్యను ఉపాధ్యాయులు అభినందించారు. పీఈటీ రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల అందజేత

రుద్రూర్: కోటగిరి మండలం ఎత్తొండ హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ సభ్యులు ఏడుగురు విద్యార్థులకు సైకిళ్లను అందచేశారు. భవాని లయన్స్ క్లబ్, భవాని ఆదర్శ లయన్స్, చందూర్ లయన్స్ సేవా, నిజామాబాద్ భూమి స్పెస్, వర్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏడు సైకిళ్లను విద్యార్థులకు అందించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



పెర్కిట్: ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలోని పిప్రి గ్రామంలో ఉద్యానవన పంటలను ట్రైనీ ఐఏఎస్ కరోలిన్ చింగ్తియాన్‌మావి శనివారం పరిశీలించారు. ఆర్మూర్ పట్టణంలోని దశరథ్ అనే రైతు సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ సాగు, మండలంలోని పిప్రి గ్రామంలోని పాలిహౌస్‌లో చేపడుతున్న పూల సాగును ట్రైనీ ఐఏఎస్ పరిశీలించారు. ఉద్యానవన శాఖ అధికారి బండారి శ్రీనివాస్ ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సౌకర్యాలను ట్రైనీ ఐఏఎస్‌కు వివరించారు. ఏవో సంధ్యరాణి, రైతులు ఉన్నారు.

ఆర్మూర్ నుంచి 66 బస్సులు

ఆర్మూర్‌టౌన్: దసరా పండుగ నేపథ్యంలో ఆర్మూర్ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ రవికుమార్ శనివారం తెలిపారు. వారం రోజుల పాటు మొత్తం 66 బస్సులు హైదరాబాద్‌తో పాటు ఇతర దూర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు.

పీహెచ్‌సీలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ వైద్య శిబిరం

వేల్పూర్/ పెర్కిట్: వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ వైద్య శిబిరం నిర్వహించారు. న్యూరో, పీడియాట్రిక్, డెంటల్ విభాగాలు ఏర్పాటు చేసి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. డీఎంహెచ్‌వో రాజశ్రీ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి అశోక్ కార్యక్రమాన్ని పరిశీలించారు. స్వస్థ్ నారీ, స్వశక్త్ పరివార్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను మండల ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. వివిధ విభాగాల ప్రత్యేక వైద్యులు చంద్రశేఖర్, అజయ్, అనిల్, కీర్తన, స్థానిక మెడికల్ ఆఫీసర్ వీణ, సూపర్‌వైజర్లు, ఆరోగ్యకార్యకర్తలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఆలూర్ మండలం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. తొమ్మిది మంది ప్రత్యేక వైద్య నిపుణులు 270 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి ఆయేషా, పీహెచ్ఎన్ వల్లీ, సూపర్‌వైజర్ అజీమా బీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


వేల్పూర్ పీహెచ్‌సీలో సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

ట్రంప్ విధానాలతో వలస ఉద్యోగుల అవస్థలు

బోధన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన విధానాలతో ఉద్యోగ, విద్య, ఉద్యోగ, ఉపాధి కోసం వలస వెళ్లిన భారతీయులు తీవ్ర పడుతున్నారని అమెరికాకు చెందిన అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాస్‌రావు అన్నారు. హెచ్ 1 బీ, హెచ్4 వీసా కలిగిన వలసదారులు ఆదివారం నాటికి తిరిగి అమెరికాకు చేరుకోవాలని ట్రంప్ తాజాగా ఆదేశాలిచ్చారని, మరో వైపు ఇక నుంచి హెచ్1 బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచారని అన్నారు. బోధన్‌కు చెందిన ఎన్ఆర్ఐ అక్కపల్లి ఉత్తమ్ అధ్వర్యంలో శనివారం బోధన్ పట్టణ కేంద్రంలోని తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో ప్రపంచ వలస సంక్షోభం–అంతర్జాతీయ చట్టం, వ్యాపార అవకాశాల అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా కావేటి శ్రీనివాస్ రావు హాజరై మాట్లాడారు. అమెరికా దేశంలో భారతీయులు అనేక రంగాల్లో నిపుణలు అత్యంత ప్రతిభ చాటి రాణిస్తు ఆర్థికంగా బలోపేతమయ్యారని గుర్తు చేశారు. విదేశాల్లో ఉద్యోగాల్లో రాణించాలంటే బహుబాషల్లో ప్రావీణ్యత ఉండాలన్నారు. విద్యార్థులు, యువత అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం న్యాయవాదిని ఘనంగా సన్మానించారు. పట్టణ ప్రముఖులు సుదర్శన్ గౌడ్, కొంద్ర వెంకటి, అబ్బగోని గంగాధర్ గౌడ్, సీనియర్ న్యాయవాది నీరడి ఈశ్వర్, గుమ్ముల అశోక్ రెడ్డి, గుంత గంగాధర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న న్యాయవాది కావేటి శ్రీనివాస్‌రావు

క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా

మాక్లూర్: నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమ్రాద్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఆర్మూర్‌లో అన్ని రకాల క్రీడాకారులు ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ.. గిరిజనులు జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం విజేత జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జ్యోతిరామ్ నాయక్, పాండునాయక్, మూడ గంగాధర్‌నాయక్, రాజేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ఆలయంలో స్వచ్ఛ భారత్

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మందుల బాలు, కలిగోట గంగాధర్, ఆకుల శీను, ఆకుల రాజు, పొల్కం వేణు, తిరుపతి నాయక్, దొండి ప్రకాశ్, బాండ్లపల్లి నర్సారెడ్డి, కలిగోట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరా చేయాలి



నందిపేట్: పంటలకు సరిపరా యూరియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరఫరా చేయాలని కోరుతూ శనివారం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తహసీల్దార్ సతీశ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజలింగం, రాములు, నల్లన్న, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ పరికరాల అందజేత

పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్ జీపీ కార్మికులకు గ్రామానికి చెందిన వేల్పుల సతీశ్ తన తండ్రి రాజేశ్వర్ వర్ధంతిని పురస్కరించుకుని రక్షణ పరికరాలను శనివారం అందజేశాడు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి హరీశ్ రెడ్డి, మాజీ వీడీసీ అధ్యక్షుడు మీనుగు రవి శంకర్, కారొబార్ వడ్ల నర్సయ్య, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

కోటగిరిలో రాస్తారోకో



రుద్రూర్: దేశ మాజీ సైనికుడికి ప్రభుత్వం కేటాయించిన భూమిని కొందరు చదును చేయడంపై కోటగిరి మండల కేంద్రంలో స్థానికులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మాజీ సైనికుడికి న్యాయం చేయాలని స్థానికులు కోరారు.

సమస్యలపై పీసీసీ అధ్యక్షుడికి వినతి



నందిపేట్: మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్‌కు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో శ్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఎస్సీ హాస్టల్ భవనానికి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నిధుల మంజూరుకు పీసీసీ అధ్యక్షుడు సానుకూలంగా స్పందించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్ తెలిపారు. అనంతరం నాయకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు..



బోధన్‌టౌన్: పట్టణ శివారులోని ఆటోగనర్‌లో ఉన్న వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని కోరుతూ బీజేపీ పట్టణ నాయకులు సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు శనివారం వినతిపత్రం అందజేశారు. వినాయక విగ్రహాలు తయారు చేసే నిర్వాహకులు మిగిలిన వాటిని అక్కడే రెండేళ్ల క్రితం వదిలి వెళ్లడంతో శిథిలావస్థకు చేరాయని వాటిని నిమజ్జనం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపి కిషన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు అరవింద్, పవన్‌కుమార్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గౌతం గౌడ్, నాయకులు గొడుగు ధర్మపురి, కంది కట్ల వాసు ఉన్నారు.

'అవినీతికి కేరాఫ్ అడ్రస్ పోచారం కుటుంబం'

వర్ని: బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుటుంబం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బాజిరెడ్డిపై పోచారం భాస్కర్‌రెడ్డి అసత్యపు ఆరోపణలు చేయడం తగదని అన్నారు. బీఆర్ఎస్‌లో అన్ని రకాల పదవులు చేపట్టి కాంట్రాక్టులు, పైరవీలు చేసిన పోచారం కుటుంబం ఇప్పుడు అసత్యపు ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు అంజిరెడ్డి, శ్రీనివాస్ రావు, మాధవరెడ్డి, మోచి గణేశ్, హరి నాయక్, నరెడ్ల శ్రీను, ఆనంద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎలమంచిలి శ్రీనివాసరావు

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

బోధన్‌టౌన్/ రెంజల్/ వర్ని: దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. శనివారం పట్టణ కేంద్రంలోని పీఎస్‌లో దుర్గామాత మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. మండపాల నిర్వాహకులు డీజే సిస్టమ్‌ను వాడరాదని సూచించారు. డీజేలు ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. సమావేశంలో సీఐ వెంకట నారాయణ, ఎస్సైలు హబీబ్‌ఖాన్, మనోజ్ పాల్గొన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని పీఎస్‌లో దుర్గామాత ఉత్సవ కమిటీ ప్రతినిధులతో బోధన్ ఏసీపీ శ్రీనివాస్ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధిక శబ్దాలు చేసే డీజేలను వినియోగించవద్దన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ విజయ్‌బాబు, ఎస్సై చంద్రమోహన్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వర్ని ఎస్సై మహేశ్ సూచించారు. మోస్రా మండల కేంద్రంలో దుర్గామాత మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. వీడీసీ చైర్మన్ బిళ్ల పోతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బోధన్‌లో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్

సంక్షిప్తం

ముస్తాబవుతున్న దుర్గాదేవి మండపాలు



డొంకేశ్వర్: దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలకు గ్రామాల్లో మండపాలు సిద్ధమవుతున్నాయి. నిర్వాహకులు వివిధ సెట్టింగ్‌లతో మండపాలను ఆకర్షించే విధంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ నెల 22న దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు.

పాఠశాలల్లో విద్యార్థులకు అభినందన సభలు

వేల్పూర్/ బాల్కొండ: మండలస్థాయి క్రీడలలో ప్రతిభ చూపి బహుమతులు గెలుచుకున్న పడగల్, కుకునూర్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం ఉపాధ్యాయులు అభినందన సభలు నిర్వహించారు. వేల్పూర్‌లో శుక్రవారం ముగిసిన మండలస్థాయి క్రీడలలో పడగల్ హైస్కూలు విద్యార్థులు ఏడు, కుకునూర్ విద్యార్థులు రెండు బహుమతులు పొందారు. దాంతో విద్యార్థులకు ఆయా గ్రామాల్లో శుక్రవారం రాత్రి డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. పాఠశాలల్లో వారిని అభినందించి వ్యక్తిగత బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో హెచ్ఎంలు రాంచందర్, హరిచరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో శుక్రవారం నిర్వహించిన కళాఉత్సవ్ 2025లో బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రిమ్సా సబుర్, కౌసర్, అయేషా పాటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఎంఈవో రాజేశ్వర్, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చర్యలు

రుద్రూర్: ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ తారాబాయి హెచ్చరించారు. రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లో ప్రభుత్వ స్థలాలు కబ్జాలవుతున్నాయని సమాచారం మేరకు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలను నిలిపివేయాలని జీపీ సిబ్బందికి సూచించారు. నిర్మాణాలు చేపడుతున్న స్థలాలకు సంబంధించిన పత్రాలు రెండు రోజుల్లో సమర్పించాలన్నారు. తహసీల్దార్ వెంట డిప్యూటీ ఉప తహసీల్దార్ సురేందర్ నాయక్, ఎంపీడీవో బీమ్‌రావు, జీపీ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

బినోలలో వైద్య శిబిరం

నవీపేట: మండలంలోని బినోల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు అశ్విని, షయిని, క్రిస్టినా, శశిధర్, సూపర్‌వైజర్లు, నర్సులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బస్టాండ్‌ను శుభ్రం చేసిన నాయకులు

రుద్రూర్: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో బీజేపీ నాయకులు ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రమదానం చేశారు. అధ్యక్షుడు హరికృష్ణ, ప్రశాంత్ గౌడ్, కృష్ణం రాజు, పార్వతి మురళి, వడ్ల సాయినాథ్, ప్రకాశ్ పటేల్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

బోధన్: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగులు, చేయుత పెన్షనర్ల నెలసరి పెన్షన్ పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి యేశాల గంగాధర్ డిమాండ్ చేశారు. వేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం పట్టణ కేంద్రంలోని బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. దివ్యాంగులు, చేయుత పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేదిక జిల్లా అధ్యక్షుడు గైని రాములు, ప్రతినిధులు షేక్ నజీర్, బాను, శ్రీనివాస్ గౌడ్, రాజు, హరీశ్, లక్కన్‌సింగ్, సాయమ్మ, లక్ష్మి, ధర్మయ్య, ప్రకాశ్ పటేల్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా పండుగలు జరుపుకోవాలి

కమ్మర్‌పల్లి: దసరా, దీపావళి పండుగలను పర్యావరణహితంగా జరుపుకోవాలని జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సెలవులలో బతుకమ్మ కోసం వివిధ రకాల పువ్వులు ,ఆకులు సేకరించినప్పుడు వాటి యొక్క శాస్త్రీయ నామాలు కూడా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని ఆల్బమ్ తయారు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కోనాపూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంను తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు.